

జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690



సంపుటి : 4 | సంచిక : 331 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 14-06-2025 | పేజీలు : 4


# జూన్ 23 నుంచి 'సుపరిపాలనలో తొలి అడుగు' విజయయాత్ర

- సీఎం చంద్రబాబు పిలుపు
- ఇంటింటికీ వెళ్లి విజయాలు వివరించండి
- కార్యకర్తలు ప్రచారంలో పోటీ పడాలి
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలతో సంక్షేమానికి దిశానిర్దేశం

అమరావతి, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 23వ తేదీ నుంచి నెల రోజుల పాటు "సుపరిపాలనలో తొలి అడుగు" పేరుతో ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి సంబంధించి గత ఏడాది రోజుల్లో అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలతో జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో సీఎం spoke at length about the government performance, future programs, and party strengthening initiatives. "విజయయాత్రను ప్రతి కార్యకర్త, ప్రతి నేత క్రమశిక్షణతో విజయవంతం చేయాలి. ప్రచారంలో పోటీ ఉండాలి. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి," అని చంద్రబాబు అన్నారు.

**పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం :**

పార్టీ సంస్థాగత కమిటీలు వేగంగా పూర్తి చేయాలని, పార్టీ కోసం పనిచేసే వారికి అందరూ అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. జూలై నెలలో కార్యకర్తలు, నాయకులకు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. అధికారంలో లేని సమయంలో ఎంతో శ్రమించిన కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దే యత్నమిదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రతిరోజూ పార్టీ కార్యకలాపాలకు కొంత సమయం కేటాయించాల్సిన అవసరం ఉందని సూచించారు.

**యోగా దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు :**

ఈనెల 21న విశాఖపట్నంలో జరిగే ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా లక్ష చోట్ల యోగా కార్యక్రమాలు జరగనున్నాయని, ఇప్పటికే 2.21 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వెల్లడించారు. మూడు రోజులు యోగా కార్యక్రమాల్లో పాల్గొనేవారికి సర్టిఫికెట్ కూడా ఇస్తామన్నారు. "యోగా... హెల్తీ, వెల్దీ, హ్యాపీ సమాజం నిర్మాణానికి ఆయుధం. ఇది మనందరి ఉద్యమం. ప్రపంచ పటంపై ఏపీకి గౌరవనామం ఇస్తుంది," అని సీఎం పేర్కొన్నారు.

**'తల్లికి వందనం'తో చరిత్ర సృష్టి :**

పెద్ద ఎత్తున ఆమోదం పొందిన 'తల్లికి వందనం' పథకానికి రూ.10 వేల కోట్ల నిధులను విడుదల చేసినట్లు సీఎం తెలిపారు. ఒకే సారి ఇన్ని నిధులు విడుదల చేయడం చరిత్రలో మొదటిసారని, ఇది తల్లిదండ్రుల్లో సంతోషం నింపిందన్నారు. "మొదటి బిడ్డకు రూ.13 వేలు, పాఠశాల అభివృద్ధికి రూ.2 వేలు చొప్పున మంజూరు చేశాం. గత ప్రభుత్వం కంటే 25 లక్షల మందికి అదనంగా అందిస్తున్నాం. వారి ఖర్చు రూ.5,540 కోట్లు అయితే, మన ఖర్చు రూ.8,747 కోట్లు," అన్నారు చంద్రబాబు.

**20న అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం :**

రైతుల సంక్షేమానికి దోహదపడే 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 20న ప్రారంభిస్తున్నట్టు సీఎం తెలిపారు. ఇది రైతుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న మరో కీలక అడుగుగా నిలుస్తుందని చెప్పారు.

**'సూపర్ -6' పథకాల అమలులో కూటమి దూసుకుపోతోంది :**

ఎన్నికల ముందు ప్రచారం చేసిన 'సూపర్-6', మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారంటీ అంశాలపై ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి, ఇప్పుడు ఆ వాగ్దానాల అమలుతో ప్రభుత్వం నిలబడ్డదని తెలిపారు. ఆర్థికంగా కష్టాల్లోనూ సంక్షేమ కార్యక్రమాలను నిష్టగా అమలు చేయగలగడం తమ ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఏడాది పాలనను పురస్కరించుకుని టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పార్టీ నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లికి వందనం.. 67.27 లక్షల మందికి రూ.8,745 కోట్ల సాయం

- అర్హులెందరైనా సహాయం.. రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం
- గత ప్రభుత్వంతో పోలిస్తే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనపు ఖర్చు

**ఉండవల్లి, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "తల్లికి వందనం" పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ చేసినట్లు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. ఈ పథకం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదలుపెట్టిన 'బాబు సూపర్ 6' హామీల్లో ఒకటని తెలిపారు.

**తల్లుల ఖాతాల్లో నేరుగా నిధుల జమ :**

పథకంలో భాగంగా మొదటి తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల తల్లులకు నిధులు మంజూరయ్యాయి. తల్లి లేని పిల్లల విషయంలో తండ్రి లేదా గార్డియన్ ఖాతాలో, అనాథాశ్రమాల్లో ఉన్నవారికి కలెక్టర్ గారి మార్గదర్శనంలో నిధులు జమచేయడం జరుగుతోంది.

**బీసీలకు పెద్దఎత్తున లబ్ధి :**

ఈ పథకం కింద 30 లక్షల బీసీలకు, 12 లక్షల ఎస్సీలకు, 4.26 లక్షల ఎస్టీలకు, 8.5 లక్షల ఈబీసీలకు, 66 వేల మైనారిటీ లబ్దిదారులకు నిధులు అందాయి. ఒక్కరే సంతానం ఉన్న 18.55 లక్షల తల్లులకు రూ.13,000, ఇద్దరు పిల్లలు ఉన్న 14.55 లక్షల తల్లులకు రూ.26,000, ముగ్గురు పిల్లలు ఉన్న 2.10 లక్షల తల్లులకు రూ.39,000 చొప్పున సాయం అందిందని మంత్రి తెలిపారు.

**అమ్మఒడితో పోలిస్తే విస్తృతంగా "తల్లికి వందనం" :**

వైసీపీ హయాంలో "అమ్మఒడి" పథకం కేవలం 42 లక్షల మంది పిల్లలకే వర్తించిందని, కూటమి ప్రభుత్వం మూడున్నర కోట్ల మందికిపైగా ఈ పథకాన్ని విస్తరించిందని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం ఏడాదికి ఖర్చు చేసిన రూ.5,540 కోట్లతో పోలిస్తే కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.8,745 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. తద్వారా ఐదేళ్లలో అదనంగా రూ.16,000 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేసే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు.

**పిల్లల కోసం పూర్తి ప్రణాళిక :**

తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్నామని, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత తమదేనని మంత్రి స్పష్టం చేశారు. మొదటి రోజే 80% మంది విద్యార్థులకు స్కూల్ కిట్ అందించామన్నారు. జూనియర్ కాలేజీ విద్యార్థులకూ స్కూల్ కిట్ అందించామన్నారు. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం అమలుచేశామని తెలిపారు.

**వన్ క్లాస్ – వన్ టీచర్ మోడల్ విస్తరణ :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి 1,200 పాఠశాలల్లో మాత్రమే అమలులో ఉన్న వన్ క్లాస్ – వన్ టీచర్ విధానాన్ని ఇప్పుడు 9,600 పాఠశాలలకు విస్తరించామని వెల్లడించారు. విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**గ్రీవెన్స్ నమోదు – డేటా సరిచూడే అవకాశం :**

జూన్ 26 వరకు అకౌంట్లలో నిధులు జమ కాని తల్లులు మనమిత్ర వాట్సాప్, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని చెప్పారు. అకౌంట్ యాక్టివ్ కాకపోయిన వారికీ ఎస్ఎంఎస్ పంపుతున్నామని, యాక్టివేషన్ తర్వాత వెంటనే నిధులు జమవుతాయని హామీ ఇచ్చారు.



"నా ఖాతాలో రూ.2వేలు వచ్చాయని నిరూపించండి" : ప్రతిపక్షానికి లోకేష్ సవాల్

తనపై వచ్చిన అవాంఛిత ఆరోపణలపై స్పందించిన లోకేష్, "రూ.2వేలు నా ఖాతాలో జమయ్యాయని 24 గంటల్లో నిరూపించండి, లేదంటే స్టేట్‌మెంట్ ఉపసంహరించుకోండి" అని ప్రతిపక్షాన్ని హెచ్చరించారు. లీగల్‌గా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**గత ప్రభుత్వాన్ని బలంగా విమర్శించిన మంత్రి :**

గత ప్రభుత్వానికి యూడైఎస్, జీఈఆర్ వంటి విద్యా ప్రమాణాలపై అవగాహన లేదని, దొంగ లెక్కలు చూపించారని లోకేష్ విమర్శించారు. తల్లికి వందనం పథకంలో కూడా పూర్వ నిబంధనలనే అమలు చేస్తున్నామని, ప్రశ్నించే హక్కు వారికి లేదన్నారు.

**"ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్"ను నెలకొల్పుతాం :**



వచ్చే ఏడాదిలోపు ఆంధ్రప్రదేశ్ విద్యా మోడల్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందనే నమ్మకాన్ని మంత్రి లోకేష్ వ్యక్తం చేశారు. విద్యార్థులకు విలువలు నేర్పేలా చాగంటి కోటేశ్వరరావును అడ్వైజరీగా నియమించామన్నారు.

**ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తో మంత్రి నారా లోకేష్ సమీక్ష :**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా గురువారం నుంచి ప్రారంభించిన బాబు సూపర్ సిక్స్ హామీ తల్లికి వందనం పథకం అమలుజరుగుతున్న తీరుపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ సమీక్షలో విద్యాశాఖ అధికారులతో పాటు ఆర్థికశాఖ, జీఎస్ డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటి వరకు ఎంతమంది తల్లుల అకౌంట్ లలో నిధుల జమ అయ్యాయో వివరాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అర్హులు ఎంతమంది ఉన్నా వారందరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆర్బీఐ దగ్గర ఫండ్ క్లియరెన్స్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి నిధుల జమకాని వారికి షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలు, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. తల్లుల బ్యాంక్ అకౌంట్లు ఇన్ యాక్టివ్ గా ఉన్నవారి విషయంలో యాక్టివ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఫోన్ నెంబర్లకు మెసేజ్ లు పంపాలని, వారు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా అకౌంట్ లో జమచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడతో పాటు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, కమిషనర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 14 జూన్ 2025,

తిథి : బహుళ తదియ (మ.03:50 వ.కు),

నక్షత్రం : ఉ/షాఢ (15తా తె.00:23వ.కు),

బ్రహ్మ ముహూర్తం : తె.04:02ల తె.04:50,

రాహుకాలం : ఉ.08:53ల ఉ.10:31,

యమగండం : మ.01:45ల మ.03:23,

వర్జ్యకాలం : ఉ.07:46 ఉ.09:38 15తా తె.0:31తె.06:24

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 14 జూన్ 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:31

సూర్యోదయం : ఉదయం గం. 05:50

జొహర్ : మధ్యాహ్నం గం. 12:20

అసర్ : సాయంత్రం గం. 03:46

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:50

ఇష : రాత్రి గం. 08:10





జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను.. అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# పాలన అంటే బటన్ కాదు... భవిష్యత్తు నిర్మాణం!

## ఎడిటోరియల్

### విష ప్రచారానికి బ్రాండ్ అంబాసడర్ వైసీపీ..
### సంకల్పానికి నిదర్శనం కూటమి ప్రభుత్వం

"ప్రజల శ్రేయస్సే.. ప్రభుత్వ ధ్యేయం" అని చెప్పుకోవడం సులువు. కానీ దాన్ని ఆచరణలో చూపించడం రాజకీయ నాయకత్వం నిజమైన క్షమతకు పరీక్ష. గతంలో సంక్షేమం పేరుతో బటన్ నొక్కే నాటకాలను చూసిన ప్రజలు, ఇప్పుడు నిజమైన సంక్షేమాన్ని, అభివృద్ధిని అనుభవించాలన్న ఆకాంక్షతో ముందుకెళ్తున్నారు. ఓటు కోసం కాదు.. బాధ్యతగా సంక్షేమం చేపట్టే పాలనను ప్రజలు కోరుతున్నారు. ఈ మార్పు ప్రారంభమైంది. ఈ మార్పునే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రతిబింబిస్తోంది.

**సంక్షేమానికి ఓ కొత్త నిర్వచనం – 'తల్లికి వందనం' :**
సంక్షేమం అంటే బటన్ నొక్కడం కాదు. బాధ్యతగా, భవిష్యత్‌ను నిర్మించే చర్యగా దాన్ని చూడాలి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో 'సంక్షేమం' అనే పదం తరచూ వినిపించింది. కానీ ఆ మాట వెనక దాగి ఉండాల్సిన బాధ్యత, పారదర్శకత కనిపించలేదు. వేదికపై బటన్ నొక్కడమే పాలనగా భావించిన దశలో – అసలైన సంక్షేమానికి తలుపులు మూసివేయబడ్డాయి. సంక్షేమం అనేది శబ్ద ప్రదర్శన కాదు – అది సామాజిక భద్రతకు మూల స్తంభంగా నిలబడే ఒక వ్యవస్థ. ఇప్పటి కూటమి ప్రభుత్వం అదే విషయాన్ని తల్లి మనసును తాకే విద్యా ప్రోత్సాహ పథకం – 'తల్లికి వందనం' ద్వారా నిరూపించింది.

**హామీని హక్కుగా మార్చిన పాలన :**
ఎన్నికల హామీగా ప్రకటించిన 'తల్లికి వందనం'ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పది మంది కాదు, పది లక్షల కుటుంబాలకు మేలు చేసేలా అమలు చేసింది. ఒక్కరోజులోనే రూ.10 వేల కోట్ల నిధులను విడుదల చేసి, 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.15 వేలు చొప్పున జమ చేయడం ద్వారా పాలనలో నిశ్చితత, నిబద్ధతను చూపింది. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయించడం ఈ పథకం ఉన్నతతను చాటిచెప్పింది. ఇది కేవలం నగదు పంపిణీ పథకం కాదు – విద్యా వ్యవస్థ పునరుజ్జీవానికి వేసిన తొలి ఇటుక.

**పాత పాలన – పరిమితుల పల్లకిలో :**
గత వైసీపీ పాలనలో 'అమ్మఒడి' పేరుతో ప్రకటించిన పథకాన్ని ప్రారంభం నుండి పరిమితి దిశగా నడిపించారు. ఎన్నికలకు ముందు ఇద్దరు పిల్లలకు రూ.15 వేలు ఇస్తామని చెప్పినా, అధికారంలోకి వచ్చాక ఒక్కరికే పరిమితం చేశారు. 75 శాతం హాజరు, విద్యుత్ వినియోగ పరిమితి, ఆదాయ ఆధారిత అడ్డంకులు వంటి అనేక కొత్త నిబంధనలతో పథకం పరిమితమైంది. ఎన్ని పిల్లలున్నా అందరికీ వర్తించేలా పథకాన్ని రూపొందించాలనే భావన అక్కడ లేదు.

అంతేకాదు, నిధుల విషయంలోనూ అమలులో అసమర్థత స్పష్టంగా కనిపించింది. నాటకీయంగా మొదటి ఏడాది రూ.15 వేలు ఇచ్చినా, మిగతా నాలుగు సంవత్సరాల్లో క్రమంగా రూ.13 వేలకు తగ్గించారు. ఐదు సంవత్సరాల్లో మొత్తంగా రూ.9,250 కోట్ల మేర కోతలు విధించారు. లబ్ధిదారుల సంఖ్యను తగ్గించేందుకు హాజరు లెక్కలు, ఆధార్ చిరునామాలు, విద్యుత్ బిల్లుల వంటివి సాకులుగా చూపారు. ఇది సంక్షేమం కాదు, సాంకేతిక కారణాలపై సామాజిక బాధ్యతల్ని వదిలేసిన పాలన.

**కూటమి పాలన – విశ్వసనీయతకు వేదిక :**
ప్రస్తుత కూటమి ప్రభుత్వం, ఈ పథకాన్ని విద్యను ప్రోత్సహించే సామాజిక లక్ష్యంగా తీసుకుంది. బాలల సంఖ్యను బట్టి కాదు, కుటుంబ అవసరాన్ని బట్టి లబ్ధి చేరాలని నిర్ణయించింది. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఒక్కరే పిల్లలు ఉన్న తల్లులు 18.55 లక్షలు, ఇద్దరు పిల్లలు ఉన్నవారు 14.55 లక్షలు, ముగ్గురు ఉన్నవారు 2.1 లక్షలు, నలుగురు ఉన్నవారు 20 వేల మంది అన్న గణాంకాలన్నీ – ఈ పథకం ఎంత సమగ్రమైనదనే విషయాన్ని చాటుతున్నాయి.

మునుపటి నాలుగేళ్లలో అమ్మఒడి కింద 42.61 లక్షల మందికే లబ్ధి కల్పించగా, ఇప్పుడు అదనంగా 24.65 లక్షల మందికి విస్తరించి, మొత్తంగా 67.27 లక్షలకు చేరారు. నిధుల పరంగా కూడా గత పాలన రూ.5,540 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత పాలన రూ.8,745 కోట్లు వెచ్చించి, మాటను మించిన కార్యక్రమాన్ని నిలబెట్టింది.



**తల్లికి వందనం.. తల్లుల తన్మయం తారాస్థాయికి! :**
"తల్లికి వందనం" అనే పదం ప్రస్తుతం లక్షలాది తల్లుల హృదయంలో నిండిన ఒక వినూత్న భావం. అది ఒక పథకానికి పేరు కాదు, ఒక పౌర బాధ్యతకు చిహ్నం. ఆ పదం టంగుమంటుంటే, తల్లుల తన్మయం తారాస్థాయికి చేరుతుంది!

– 18,55,760 తల్లులు ఒక్కరే సంతానంతో జీవనం సాగిస్తున్నారు. ఆ ఒక్క బిడ్డే వారి ప్రపంచం, వారి కలలకే కాదు – ఊపిరికే ఆధారంగా మారింది. రూ.13,000 తమ ఖాతాలో జమ అయ్యిందని మెసేజ్ వచ్చినప్పుడు.. తల్లి కళ్లలో మెరిసిన ఆనందపు జ్యోతి మాటల్లో చెప్పలేం. అది కేవలం ఒక క్రెడిట్ ఎస్ఎంఎస్ కాదు – ఆ బిడ్డ భవిష్యత్తుపై వేసిన తొలి అడుగు.

– 14,55,322 తల్లులకు ఇద్దరేసి పిల్లలు, అంటే సుమారు 29 లక్షల మంది చిన్నారులు. ఇద్దరు పిల్లల్ని చదివించాలి అంటే ఆర్థికంగా తల్లికి నిద్రే ఉండదు. కానీ ఇప్పుడు రూ.26,000 వారి ఖాతాల్లోకి నేరుగా జమ కావడం ద్వారా "ఇద్దరినీ సుఖంగా చదివించగలనేమో" అన్న తృప్తి తల్లుల ముఖాల్లో కనిపిస్తోంది. ఇది నిజమైన సంక్షేమం స్పృహ.

– ఇక 2,10,684 తల్లులకు ముగ్గురు పిల్లలు (మొత్తం 6.3 లక్షల పిల్లలు), 20,053 తల్లులకు నలుగురు పిల్లలు (80,212 మంది పిల్లలు). ఇంత మందిని పెంచే తల్లుల త్యాగం అక్షరాలకు అతీతం. ఈ తల్లులకు వరుసగా రూ.39,000, రూ.52,000 బ్యాంకు ఖాతాల్లోకి జమ అయ్యాయి. ఆ డబ్బు కేవలం అంకెల రూపంలోనేం కాదు.. అది వాళ్ల కన్నీళ్లను తుడిచే భరోసా. పస్తులు ఉండకూడదన్న బాధను పోగొట్టే ఉపశమనం.

ఈ మెసేజ్‌లు కేవలం బ్యాంకింగ్ లావాదేవీలు కాదు.. ప్రతీ తల్లి గుండెల్లో సంక్షేమం పట్ల మిగిలిన విశ్వాసం. ఇది కుటుంబాన్ని నిలబెట్టే నీటిచుక్క, భవిష్యత్తు మీద అద్దం వేసే కాంతిపుంజం. ఈ రోజులు తెచ్చిన ప్రభుత్వం గురించి తల్లులు చెబుతున్నారు

**విద్యా రంగ పునాదుల పునర్నిర్మాణం :**
గత పాలనలో విద్యావ్యవస్థపై అసౌకర్యాలు వెల్లువెత్తాయి. పాఠశాలల విలీనాలు, సృజనాత్మక కార్యక్రమాల నిషేధం, స్కాలర్‌షిప్‌ల ఆలస్యం, విద్యార్థుల మానసిక స్థితి, తల్లిదండ్రుల ఆర్థిక భారం – అన్నీ కలసి ఒక సంక్షేమ వ్యవస్థను క్షీణింపజేశాయి. ఇప్పుడు పునర్నిర్మాణ దిశగా తలపెట్టి.. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ), ఆర్టీజీఎస్ ఆధారంగా లైవ్ ట్రాకింగ్, లబ్ధిదారుల జాబితాల పారదర్శక ప్రచురణ వంటి మార్గాల్లో ప్రజలకు విశ్వాసం కల్పిస్తోంది.

**తెనాలిలో రౌడీలకు పరామర్శ.. ప్రజాస్వామ్యంపై అపచారం :**
జగన్ రెడ్డి తెనాలిలో చేసిన తాజా పర్యటన ఏకంగా ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. గుంటూరు జిల్లా తెనాలిలో గత కొన్ని రోజులుగా గంజాయి విక్రయాలు, రౌడీ మూకల ఆగడాలు, మహిళలపై వేధింపులపై స్థానికంగా తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఐతా నగర్ పరిధిలోని రౌడీ షీటర్లను పరామర్శించేందుకు వైసీపీ అధినేత స్వయంగా వెళ్లడం సాధారణం కాదు.. ఇది వైసీపీలో నేరగాళ్లకే అధిక ప్రాధాన్యం ఉందన్న సంకేతం.

ఈ పరిణామం తెలుసుకున్న వెంటనే దళిత సంఘాలు, ప్రజాసంఘాల నేతలు రోడ్డెక్కారు. జగన్ కాన్వాయ్ వస్తుండగానే వారు నల్లబెలూన్లు ఎగురవేసి నిరసన వ్యక్తం చేశారు. "రౌడీ నాయకుడికి స్వాగతం లేదంటూ" నినాదాలు గుప్పించారు. ఇది ఆ ప్రజా వర్గాల వేదన మాత్రమే కాదు.. జగన్ పాలనపై ప్రజల్లో ఏర్పడిన అసంతృప్తికి ప్రతిబింబం.

ఈ పర్యటనకు రాజకీయ నేపథ్యం కూడా ఉంది. ఏప్రిల్ 25న తెనాలిలో జాన్ విక్టర్, కరీముల్లా, రాకేష్ అనే ముగ్గురు యువకులపై కొందరు పోలీసులు అమానుషంగా ప్రవర్తించిన ఘటన స్థానికంగా తీవ్ర దుమారాన్ని రేపింది. ఈ దళిత, మైనారిటీ యువకులపై పోలీసుల దాడి నేపథ్యంలో, జగన్ రెడ్డి రౌడీ ముఠాలను పరామర్శించడమేంటని ప్రజలు నిలదీయడం సమంజసమే. బాధితుల వద్దకు కాకుండా దాడి చేసిన మూకల వద్దకు వెళ్లిన జగన్ అసలు స్వభావాన్ని ఆవిష్కరిస్తోంది.

ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. ప్రజలపక్షాన నిలబడి ఉండాల్సిన నాయకుడు.. రౌడీ మూకల పక్షాన ఎందుకు? బాధితులను పరామర్శించకుండా, దళిత, మైనారిటీ వర్గాల యువకుల విషయంలో మౌనం పాటించి, ముఠాలకు మద్దతుగా కనిపించడం ఎలా న్యాయంగా చెప్పుకోగలరు?

ఇది జగన్ మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యంపై చేసిన చారిత్రక తప్పిదంగా మిగిలిపోతుంది. పాలనలో తానేంటో, ప్రజలకు అసలు ప్రాధాన్యత ఎంత ఉందో తెనాలిలో జరిగిన ఈ పర్యటన మరోసారి తెలియజేసింది. ఇది శాసనసభ సభ్యుడి పర్యటన కాదు.. నేరగాళ్ల మద్దతుదారుడి సందర్శన.

**అరాచక రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం.. జగన్ రెడ్డి :**
పొదిలిలో మహిళలపై రాళ్ల దాడి.. జగన్ రెడ్డి అరాచక రాజకీయం **మరోసారి వెలుగులోకి :**
రాజకీయాల్లో విభేదాలు సహజం. కానీ ప్రజలపై దాడులు చేయడం, ముఖ్యంగా మహిళలపై రాళ్లు వేయించడం ఎంతటి నీచమైన రాజకీయానికి నిదర్శనం? ఇటీవల ప్రకాశం జిల్లా పొదిలిలో జరిగిన సంఘటన, జగన్ రెడ్డి పార్టీ అసలైన చరిత్రను మరొకసారి బయటపెట్టింది. ప్రజలు ప్రశ్నిస్తే వారిపై రాళ్లదాడులు చేస్తారా? మహిళలు నిరసన తెలిపితే ముమ్మాటికీ రక్తం పారిస్తారా?

జగన్ రెడ్డి పొదిలి పర్యటన సందర్భంగా సాక్షి ఛానెల్‌లో నిర్వహించిన టీవీ డిబేట్ కృష్ణంరాజు నవ్యాంధ్ర రాజధాని అమరావతిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలపై వైసీపీ కార్యకర్తలు రాళ్లతో విరుచుకుపడటం, మహిళలను గాయపరచడం, చిల్లర్ల గుంపుల్లా ఓటు అడిగే పార్టీ అసలు విలువలు ఏమిటో చూపిస్తోంది. రోడ్డుపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలే లక్ష్యంగా మారిపోవడం, సామాజిక న్యాయం మాటనేసే వైసీపీకి ఎలాంటి నైతికత ఉందన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

ఇక్కడే అసలు విషయం – ఈ దాడుల నేపథ్యంలో జగన్ రెడ్డి స్పందించలేదు. బాధితులను పరామర్శించలేదు. ఆ మహిళలకు న్యాయం చేయలేదు. కానీ రౌడీషీటర్లను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన నాయకుడే, బాధిత మహిళల దైన్యం పట్ల కనీస దయ చూపించకపోవడం అసలు పాలకుడిగా ఉండటానికి అర్హత ఉందా అన్న ప్రశ్నను బలపరుస్తోంది.

ఇదే సమయంలో ప్రజలు చూడగలిగిన మార్పు – కూటమి ప్రభుత్వం తీరు. అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులకు రాజకీయ ఒత్తిడుల నుంచి విముక్తి కల్పించి, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం ఇది. దాడులు జరిగితే బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించేది, న్యాయం కోసం నిలబడేది ఇప్పటి పాలన. మహిళల గౌరవానికి గర్వంగా నిలబడేలా చర్యలు తీసుకుంటోంది. హింసను ప్రోత్సహించేది కాదు, దానిపై దండన విధించేది.

ఒకవైపు మహిళలపై రాళ్లు విసురుతూ ఓటు అడుగుతున్న వైసీపీ.. మరోవైపు మహిళలకు గౌరవం, రక్షణ, ఆర్థిక భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం. ఇక్కడే ప్రజలు తేల్చుకుంటున్నారు.. తమ భవిష్యత్తును ఏ నాయకత్వానికి అప్పగించాలో.

పొదిలిలో రాళ్లు విసిరినది కేవలం కొన్ని గుంపులు కాదు – అది వైసీపీ అరాచక పాలనకు, దానిలో ఉన్న అసహనానికి, ప్రజల తీర్పును తట్టుకోలేని ఒత్తిడికి ప్రతిరూపం. ప్రజల తీర్పును గౌరవించని నాయకత్వం, ప్రజలపై నడుచుకునే సాహసం చేయడం ప్రజాస్వామ్య దుర్వినియోగానికి పరాకాష్ట.

**ముగింపు :**
ప్రజల నమ్మకాన్ని విష ప్రచారంతో కాపాడలేరు. బటన్ నొక్కి శబ్దాలు చేస్తున్న పాలకులకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పే కాలం వస్తుంది. ఒకవైపు అభద్రత, అసత్యాలు, అరాచకాలు విస్తరిస్తే.. మరోవైపు పారదర్శకత, సంకల్పం, సమగ్ర సంక్షేమం వెలుగునిస్తుంది. ప్రజల అభిప్రాయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి – విషప్రచారానికి కాదు.. విశ్వసనీయ పాలనకే ప్రజల మద్దతు.



జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## సూర్య, చంద్రప్రభలపై దేవదేవుని కటాక్షం

**నేడు శ్రీవారి రథోత్సవం**



**తిరుపతి, జూన్ 13 (జనస్వరం) :** తిరుపతికి 20కి.మీల దూరంలో కొలువైన అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 08 గం.లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణ అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. ఉదయం 5 గంటలకు శ్రీవారికి, అమ్మవార్లకు అభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం 7.30 – 8 గం.ల మధ్య శ్రీవారిని వాహన మండపంలోకి వేంచేపు చేశారు. తదుపరి ఉ. 8 – 9 గం.ల మధ్య సూర్య ప్రభ వాహనంపై స్వామి వారు విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ కనులవిందుగా జరిగింది. కాగా రాత్రి 07 గం.లకు చంద్రప్రభ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు.

**నేడు రథోత్సవం :**
శనివారం ఉదయం 09గం.లకు రథోత్సవం జరుగుతుంది. వాహన సేవల్లో టీటీడీ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

## షహనాజ్‌కు డాక్టరేట్ ప్రధానం



**పులివెందుల, జూన్ 13 (జనస్వరం) :** స్థానిక జెఎన్టీయూ కళాశాలలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న షహనాజ్‌కు, ఇండోర్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యూనివర్సిటీ పీహెచ్డీ డిగ్రీని ప్రధానం చేసింది. జెఎన్టీయూ కళాశాలలో పని చేస్తూనే డాక్టర్ ఏపీజే యూనివర్సిటీలో ఆరు సంవత్సరాలుగా పీహెచ్డీ చేస్తున్నారు. ఈ సందర్భంగా షహనాజ్ మాట్లాడుతూ కమ్యూనికేషన్స్, ఇన్స్టుమెంటేషన్‌లో ఫేస్ లాకింగ్ కోసం తక్కువ పవర్ అలాగే తక్కువ లీకేజీ ట్రాన్సిస్టర్లను ఉపయోగించి నాలుగు రకాల ఔట్పుట్స్ను ఉత్పత్తి చేశారని తెలిపారు. అనాలసిస్ అండ్ డిజైన్ ఆఫ్ ఫేస్ లాక్ డు లూప్ విత్ మల్టిపుల్ ఔట్పుట్ యూజింగ్ వీఎల్ఎస్ఐ టెక్నాలజీ, పేరుతో డాక్టర్ రాహుల్ మిశ్రా పర్యవేక్షణలో పీహెచ్డీ రీసెర్చ్‌ని పూర్తి చేశారు. అందుకు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ శేష మహేశ్వరమ్మ, ఈసీఈ హెచ్ఓడి డాక్టర్ తాజ్ మహబూబ్, తోటి అధ్యాపకులు సిబ్బంది ఆమెను అభినందించారు.

## ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్‌హెచ్ 65 విస్తరణ

**- భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలతో తుది డీపీఆర్**

**- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** విజయవాడ – హైదరాబాద్ సెక్షన్‌లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణలో భాగంగా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తుది డీపీఆర్‌ను పక్కాగా రూపొందించాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆరు లైన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు సంబంధించి శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్ హెచ్ఏఐ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, నగరపాలక సంస్థ తదితర శాఖలతో ఐకాన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను భాగస్వామ్య పక్షాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి విజయవాడ సెక్షన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ 226 కిలోమీటర్ల మేర ఎన్ హెచ్ 65 రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరించడం శుభపరిణామన్నారు. అయితే ప్రాజెక్టు రూపొందించడంలో అన్ని శాఖల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రాజెక్ట్ రిపోర్ట్ పక్కాగా ఉండాలన్నారు. ప్రస్తుత ట్రాఫిక్ సమస్యను, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విస్తరణలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ప్రధాన వాణిజ్య, పరిశ్రమ కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలు ఎక్కువగా ఉండటంతో వ్యాపార వాణిజ్య కూడల్లుగా ప్రసిద్ధి చెందుతున్నాయన్నారు. ఎన్‌హెచ్ 65 రహదారిలోని తెలంగాణ రాష్ట్రం మందోళ్ళ గూడెం గ్రామం నుండి ప్రారంభమై ప్రధానంగా చౌటుప్పల్, చిట్యాల, నార్కెట్ పల్లి, నకిరేకల్, సూర్యారావుపేట, కోదాడ మీదుగా నందిగామ, కీసర, పరిటాల, మూలపాడు, ఇబ్రహీంపట్నం నుండి గుంటుపల్లి విలేజ్ వరకు 266 కిలోమీటర్లను ఆరు లైన్ల రహదారిగా విస్తరించనున్నారన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే గుర్తించిన ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్స్ వద్ద విస్తరణలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట మేజర్, మైనర్, వంతెనలు, అండర్ పాస్‌లు, రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలు టోల్ ప్లాజాలు, బస్ బే, ట్రక్ లేబైలు తదితర నిర్మాణాలలో సంబంధిత శాఖలను ముందుగా సంప్రదించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇబ్రహీంపట్నం నుండి గొల్లపూడి వరకు హెవీ ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని విస్తరణ ఉండాలన్నారు. బెంజ్ సర్కిల్ నుండి ఆటోనగర్ వరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరు రహదారులపై ప్రవహించడాన్ని తక్షణమే పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను పార్లమెంట్ సభ్యులు ఆదేశించారు. నోవాటెల్ హోటల్ వద్ద సర్వీస్ రోడ్డుకు అలైన్మెంట్ పూర్తయిందని, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఆరు లైన్ల రహదారి విస్తరణలో సంబంధిత శాఖల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీపీఆర్ రూపొందించడం జరిగిందన్నారు. శాఖల సమన్వయంతో విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. విస్తరణకు అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, డీసీపీ ట్రాఫిక్ ఎం. కృష్ణమూర్తి నాయుడు, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.విద్యాసాగర్, నందిగామ ఆర్‌డీఓ కె.బాలకృష్ణ, ఆర్ అండ్ బి ఎస్ఈ జీబీ భాస్కరరావు, సంబంధిత మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

## కలకలం రేపిన యువతి మృతదేహం



**పులివెందుల, జూన్ 13 (జనస్వరం) :** కడప జిల్లా కలసపాడు మండలం జాతివర్తి పల్లె సమీపంలో శుక్రవారం రోడ్డుపై ఓ యువతి మృతదేహం కలకలం రేపింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై తిమోతి ఘటనపై ఆరా తీస్తున్నారు. ఇది హత్యా? లేక రోడ్డు ప్రమాదమా ? అనే కోణంలో విచారణ చేస్తున్నారు. ఆమె కవలకుంట్ల గ్రామానికి చెందిన నారిపోగు ఎలిజిబెత్ స్థానికులు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## అమరావతికి నగదు బహుమానం



**పులివెందుల, జూన్ 13 (జనస్వరం) :** నియోజకవర్గంలోని వేంపల్లి మండలం పాములూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో అత్యంత ప్రతి చూపిన అమరావతికి సదరు గ్రామనివా సి శివ శంకర్ రెడ్డి అందజేసిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. సదరు మండల పరిధిలోని అలవలపాడు గ్రామానికి చెందిన అమరావతి పాములూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో పాములూరు గ్రామానికి చెందిన శివశంకర్ రెడ్డి ఈ విరాళం అందజేశారు. కాగా 1988 నుంచి ఇప్పటివరకు శివ శంకర్ రెడ్డి ప్రతిభా విద్యార్థులకు నిరవధికంగా నగదు పురస్కారం అందజేస్తూ వస్తున్నాడు. శివ శంకర్ రెడ్డి ఔదార్యం దాతృత్వం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే జగన్ రెడ్డి, భారతి రెడ్డి క్షమాపణలు చెప్పాలి

- విద్యార్థి, యువజన, మహిళ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
- తుమ్మలపల్లి కళాక్షేత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన
- మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్



**విజయవాడ, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ను ప్రోత్సహిస్తున్నందుకు వ్యతిరేకంగా పశ్చిమ నియోజకవర్గంలోని విద్యార్థి, యువజన, మహిళ సంఘాలు శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. సాక్షి పత్రిక, టీవీ ఛానెల్ అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, మహిళలను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేయిస్తున్న వైసీపీ అధినేత, ఎమ్మెల్యే జగన్, సాక్షి మీడియా నిర్వాహకురాలు భారతి రెడ్డి ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలంటూ విద్యార్థి, యువజన, మహిళ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అధికారం కోల్పోవటంతో ఎమ్మెల్యే జగన్ రెడ్డి అరాచక శక్తుల్ని పెంచి పోషిస్తున్నాడంటూ మండిపడ్డారు. మహిళలకు గౌరవం ఇవ్వటం తెలియని కొమ్మినేని శ్రీనివాసరావు లాంటి సంస్కారం లేని వ్యక్తులకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే జగన్‌కి సిగ్గుందా అంటూ ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీఏ కూటమిలో సుపరిపాలన కొనసాగుతున్న ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించటానికి జగన్ ప్రయత్నించటం చాలా బాధకరమన్నారు. సాక్షి ఛానెల్ డిబేట్‌లో వ్యాఖ్యలు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలందరూ గత ప్రభుత్వంలో జగన్ వైఖరి నచ్చక 11 సీట్లకే పరిమితం చేశారని, జగన్, వై.ఎస్.భారతి రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. లేకపోతే ఆత్మాభిమానం గల మహిళలుగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఎన్టీఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుకాశి సరిత, సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, టి.ఎన్.ఎస్.ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సాయిచరణ్ యాదవ్, తెలుగు యువత ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ బాబు, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, తెలుగు మహిళ నాయకురాలు షేక్ గౌసియా, షేక్ నసీమా,లక్ష్మీ, నందకుమారి,కె.సరిత,మాదల సత్య, తెలుగు యువత విద్యార్థి నాయకులు దాడి మురళీ, రాంబాబు, జాహీద్, సంతోష్, హనుమంతురావు, నందం భవానీ ప్రసాద్, సురభి బాలులతో పాటు విద్యార్థి, యువజన మహిళ సంఘ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రోన్ టెక్నాలజీతో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



**పులివెందుల, జూన్ 13 (జనస్వరం) :** డ్రోన్ టెక్నాలజీతో రైతులకు అండగా నిలవాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టీడీపీ నేత రఘునాథరెడ్డి పేర్కొన్నారు. రూ.9.80 లక్షల విలువైన వ్యవసాయ డ్రోన్ పొందేందుకు రుణ సదుపాయం పొంది అలాగే రైతు వాటా చెల్లించిన లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైతు గ్రూప్ సభ్యులకు స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో కిసాన్ డ్రోన్ పరికరాన్ని ఆయన శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతికత, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు సమయాన్ని ఖర్చులను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం చొరవచూపుతోందన్నారు. అలాగే ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణలో భాగస్వాములై నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ముందడుగు వేసిన యువ రైతులకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ ప్రోత్సాహం నిమిత్తం 80 శాతం సబ్సిడీ వ్యవసాయ శాఖ అందిస్తుందన్నారు. వ్యవసాయాన్ని సులువుగా లాభదాయకంగా మార్చే దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం తొలి అడుగు వేసిందన్నారు. రైతు బృందాలు రైతు సంఘాలు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

**రూ.40 లక్షల దుంగలు సహా మోటారు సైకిళ్లు స్వాధీనం**



**తిరుపతి, జూన్ 13 (జనస్వరం) :** కడప జిల్లా పాలకొండలు రిజర్వు ఫారెస్ట్ పరిధిలో 34 ఎర్రచందనం దుంగలతో పాటు రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకుని, ఐదుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జె.బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె.అల్లిబాషా టీమ్ గురువారం సాయంత్రం కడప జిల్లా ఫారెస్ట్ రేంజి అన్నా సముద్రం ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం మామిళ్లపల్లి బీట్ పరిధిలోని పాలకొండలు అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు కనిపించారు. వారిని సమీపించడంతో వారు పారిపోడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారు. వారి నుంచి 34ఎర్రచందనం దుంగలు, వారు ఉపయోగిస్తున్న రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని కడప, అన్నమయ్య జిల్లా వాసులుగా గుర్తించారు. దుంగలు సహా పట్టుకున్న స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగలు విలువ రూ.40లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో డీఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, ఎండీ షరీఫ్ పాల్గొన్నారు.

## లడ్డూ ప్రసాదంపై ఆరోపణలు సత్య దూరం



**తిరుమల, జూన్ 13 (జనస్వరం) :** తిరుమల లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి ఆరోపణలను టీటీడీ తీవ్రంగా ఖండించింది. ఈనెల 8న స్వామివారి లడ్డూ ప్రసాదం తినేటప్పుడు నోటిలో గాయమైందని సదరు వ్యక్తి ఆరోపణలు చేశారు. వెంటనే స్పందించిన టీటీడీ, సదరు వ్యక్తిని అంబులెన్సు ద్వారా తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేశారు. అనంతరం స్విమ్స్ ఆసుపత్రిలో కూడా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలలో సదరు వ్యక్తి ప్రసాదం తినేటప్పుడు తన నాలుకను తానే కొరుక్కోవడంతో నాలుక కింద భాగంలో కేవలం చిన్నపాటి గాయం అయినట్లు రిపోర్ట్స్ వచ్చాయి. అయినప్పటికీ, టీటీడీ వద్ద నష్ట పరిహారం పొందాలనే దురుద్దేశంతో సదరు వ్యక్తి లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నట్లు టీటీడీ గుర్తించింది. శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేయడాన్ని టీటీడీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజలను గందరగోళపరిచేలా ఇలాంటి దురుద్దేశపూరిత చర్యకు పాల్పడిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీటీడీ స్పష్టం చేస్తోంది.

## "తల్లికి వందనం" పై జగన్ పార్టీ విషప్రచారం



**తిరుపతి, జూన్ 13 (జనస్వరం) :** ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి "తల్లికి వందనం" కార్యక్రమం కింద తమ కూటమి ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తుంటే కడుపు మంటతో వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రూ.2వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. జగన్ వైసీపీ పాలనలో కూడా రూ.13 వేలు ఇచ్చారు. అంటే అప్పుడు రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్‌కు చేరాయా? జగన్ బ్యాచ్ చెప్పాలని కోరారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం ఇప్పుడు 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందని గణాంకాలతో వివరించారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా? అని వెంకిటీల ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు. రూ.2 వేలు లోకేష్ బాబు కొట్టేశారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే న్యాయ పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడుగుడ్డులు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్న నీచ చరిత్ర వైసీపీది అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారని.. ఇప్పుడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది.

## ఊబలగరువుకు తారు రోడ్డు నిర్మించండి

**జనసేన పార్టీ మండలాధ్యక్షుడు బుజ్జిబాబు**





**చింతపల్లి, జూన్ 13 (జనస్వరం) :** గడపగడపకు కార్యక్రమం పేరిట గత వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లో పర్యటనలు చేసినప్పటికీ గ్రామాల వాస్తవ సమస్యలకు మాత్రం పరిష్కారం దొరకలేదని జనసేన పార్టీ మండలాధ్యక్షుడు వంతల బుజ్జిబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అంజలి శనివారం పంచాయతీ పరిధిలోని మారుమూల ఊబలగరువు గ్రామానికి తారు రోడ్డు నిర్మించాలని అధికారులను మొరపెట్టుకున్నారు. గ్రామస్థుల ఆహ్వానంతో శుక్రవారం గ్రామాన్ని సందర్శించిన ఆయన గ్రామ ప్రజలతో గ్రామాల సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊబలగరువు గ్రామానికి నాలుగు కిలోమీటర్ల మేర తారు రోడ్డు అవసరం ఉంది. అలాగే తాగునీరు, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి భవనాల లేమి గ్రామాన్ని ఇప్పటికీ వెనుకబాటులో ఉంచుతోంది. 78 ఏళ్ళుగా తామరపల్లి, ఊబలగరువులకు సరైన రహదారి లేకపోవడం శోచనీయమైన అంశమని వ్యాఖ్యానించారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు ఎన్నిసార్లు వినతులు చేసినా స్పందన లేదని ఆరోపించిన ఆయన రాజకీయ ప్రయోజనాలకే ఈ కార్యక్రమాన్ని వాడుకున్నారని వివరించారు. పల్లె ప్రగతే మా ధ్యేయం. మారుమూల గిరిజన గ్రామాల్లోని సమస్యలను జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కోఆర్డినేటర్ వంతల రాజుబాబు, సీనియర్ నాయకులు మఠం శ్రీనివాస్, గసాడి దిలీప్, పాంగి శివ, కిలో కోటేశ్వరరావు, మర్రి అనిత, వంతల లక్ష్మణ్, సిందేరి రామదాస్, మరి శంకర్, మర్రి శ్రీనివాస్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు జమాల్ ఖాన్ సాయహస్తం

**ఇంటి నిర్మాణ సామాగ్రి పంపిణీ**




**వీఆర్ పురం, జూన్ 13 (జనస్వరం) :** మండలంలోని రాజుపేట పంచాయతీ పరిధిలోని సీతంపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇంటి సామాగ్రి పూర్తిగా దగ్ధమైన బాధిత కుటుంబాలకు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ చేతులారా సహాయం అందించారు. జూన్ 6న విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల ముత్యాల రమేష్, ముత్యాల సుందర రామయ్య అనే ఇద్దరి ఇళ్లలో అగ్ని ప్రమాదం సంభవించి, ఇంటి సామాగ్రి పూర్తిగా కాలిపోయింది. ప్రమాదం సమయంలో బాధిత కుటుంబాలు ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై స్థానికులు జమాల్ ఖాన్‌ను సంప్రదించగా, ఆయన తక్షణమే స్పందించి, శుక్రవారం స్వయంగా గ్రామానికి వచ్చి బాధితులను పరామర్శించారు. అనంతరం ఇనుప పైపులు, సిమెంట్ షీట్లు వంటి ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ "ఈ కుటుంబాలకు చెందిన నిత్యవసర వస్తువులతో పాటు విలువైన వస్తువులు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. జరిగిన నష్టం ఎవరూ పూడ్చలేరు. నా వంతుగా అవసరమైన నిర్మాణ సహాయాన్ని అందజేశారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ ముత్యాల రామారావు, చింతూరు మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు జహంగీర్, బీరక ప్రకాశ్ రావు, శంకర్రావు, మామిడి రాజు, ములకాల సాయి, మాచర్ల వేణు, శేషు, అంజన్ రావు, ముంజపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ విగ్రహం తొలగింపుపై బౌద్ధ సమాజ ఆగ్రహం



**భైంసా, జూన్ 13 (జనస్వరం) :** ముథోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో బుద్ధ విగ్రహాన్ని అధికారులు తొలగించిన ఘటనపై బౌద్ధ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. సంబంధిత ఆర్డిఓ, తహసీల్దార్‌లు బుద్ధ విగ్రహాన్ని తొలగించడంపై అనుమతి ఎవరు ఇచ్చారన్న దానిపై ప్రశ్నలు తలెత్తాయి. బుద్ధ అంబేద్కర్ విగ్రహం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భైంసాలో అంబేద్కర్ విగ్రహం వద్ద 18వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడ్పాలె మాట్లాడుతూ "బుద్ధ విగ్రహం భూమిలో ఉండగా దాన్ని తొలగించడానికి అనుమతి ఎవరు ఇచ్చారు? సంబంధిత అనుమతి పత్రాలను మీడియా ముందు ఉంచాలి," అని అధికారులను ప్రశ్నించారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ రత్న జాడే ప్రజ్ఞ కుమార్ మాట్లాడుతూ "అధికారులు రెండు వర్గాలకు న్యాయం చేయాల్సిన సమయంలో, వివాదానికి దారి తీసే చర్యలు చేపట్టారు," అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుద్ధ విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించకపోతే, కేంద్రంలో ఉన్న భారతీయ బౌద్ధ మహా సభకు చెందిన అన్ని సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు హస్దే దేవదాస్, సలహాదారులు జంగ్మే గిరిధర్, జనరల్ సెక్రటరీ హాట్టే రావ్ లక్ష్మణ్, దాసరి రాజారాం, ఏఎస్ఎస్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాగ్మారే నారాయణ్, విఠల్ బోక్లే, దయానంద్, కాంత రావ్, రాందాస్, ఆత్మ రామ్, బెంబర్ తదితరులు పాల్గొన్నారు. బోరిగాం గ్రామ ప్రజలు పెద్దఎత్తున సంఘీభావం వ్యక్తం చేశారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన శ్రీకాంత్ రెడ్డి

**ప్రజా సంక్షేమ పథకాలపై చర్చ**



**హైదరాబాద్, జూన్ 13 (జనస్వరం) :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఏఐసీసీ డేటా, ఐటీ స్టేట్ కోఆర్డినేటర్ ఎన్ని శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను సత్కరించినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా సంక్షేమ పథకాల అమలుపై, పేదలకు న్యాయం జరిగేలా తీసుకోవలసిన చర్యలపై చర్చించామని చెప్పారు. అలాగే ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కూడా సవివరంగా చర్చ జరిగిందని వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**బొంరాస్‌పేట, జూన్ 13 (జనస్వరం) :** వికారాబాద్ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వోగా సేవలందిస్తున్న డాక్టర్ రవీందర్ యాదవ్‌కు తెలంగాణ అవతరణ దినోత్సవం (జూన్ 2) సందర్భంగా ఉత్తమ అధికారి అవార్డు లభిం చింది. ఈ పురస్కారాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ యాదవ్‌ను శాలువాతో, పుష్పగుచ్ఛా లతో సత్కరించారు. మండలంలోని పలువురు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ "డాక్టర్ రవీం దర్ యాదవ్ అందిస్తున్న వైద్య సేవలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. ఆయన మరోమారు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం సంతోషకరం" అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలందిస్తూ, ఇంకా ఉన్నతమైన అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రజలందరిపై ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలి

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- చిట్టినగర్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు హాజరు
- నగర అభివృద్ధిలో నగరాలు ఒక భాగం



**విజయవాడ, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** "పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధి జరిగే విధంగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ శాసనసభ్యుడు మరుపిళ్ల చిట్టి కాలం నుంచి నగరాలు అభివృద్ధిలో ఒక భాగం అయ్యారు" అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. చిట్టినగర్‌లో జరుగుతున్న నగరాల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో ఆలయ కమిటీ సభ్యులు పురోహితులు ఎంపీ కేశినేని శివనాథ్‌కు స్వాగతం పలికారు. ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామిను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నగరాలు వారి సొంత నిధులతో గుడి, కళ్యాణ మండపం ఏర్పాటు చేసుకోవటం చాలా గొప్ప విషయమన్నారు. అలాగే వివిధ సహాయ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలను ఆదుకునే విషయంలో నగరాలు ఎప్పుడు ముందంటారని కొనియాడారు. ఆలయ అభివృద్ధి, ఆలయ కమిటీకి అండగా ఉంటామన్నారు. ఐదు రోజుల పాటు జరిగే శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రజలందరూ పాల్గొని ఆభగవంతుడి ఆశీస్సులు పొందాలని సూచించారు. రాష్ట్రాన్ని సుభిక్షంగా చూడాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిల్లా శీను, నగరాల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్. బేగ్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దనేకుల సుబ్బారావు, పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు ఆర్ మాధవ, పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు సుకాశి సరిత, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, మైలవరపు కృష్ణ, ఆర్.శ్రీనివాసరావు (మాస్టారు), టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి రామారావు, టీడీపీ సీనియర్ మహిళా నాయకురాలు బంక నాగమణి, ఆలయ కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు



**విజయవాడ, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ సీహెచ్.శంకరరావు, ఎంపీ కేశినేని శివనాథ్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలు ఎంపీ కేశినేని శివనాథ్ వారితో చర్చించారు. డివిజనల్ సెక్రటరీ ఎం.లీల, ఏపీ స్టేట్ జనరల్ సెక్రటరీ జి.ఎన్.శ్రీనివాసరావు, ఎ.డి.ఎస్. కె.పాములు, హూడా మాజీ ఛైర్మన్ తుమాటి ప్రేమనాథ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



**దెందులూరు, జూన్ 13 (జనస్వరం) :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుందని మేదినరావుపాలెం గ్రామస్తులందరూ ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మేదిన రావు పాలెం టీడీపీ గ్రామ ఉపాధ్యక్షులు, బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని మేదినరావు పాలెం గ్రామ పరిధిలోని కొవ్వలి వారి గూడెంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని మేదినారావు పాలెం గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు బాదంపూడి రమేష్ పరిశీలించారు. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందించిన పుస్తకాలను కిట్లను విద్యార్థులకు అందజేశారు. అంగన్వాడి టీచర్లు ప్రభుత్వ లక్ష్యాలు కనుగొనంగా పనిచేయాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ నాణ్యమైన పౌష్టికాహారాన్ని చిన్నాలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని బాదంపూడి రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వల వారి గూడెం ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ సిబ్బంది ఉన్నారు.

## రవికుమార్ ఆకస్మిక మృతి ఆర్టీసి ఉద్యమాలకు తీరని లోటు

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**



**ఏలూరు, జూన్ 13 (జనస్వరం) :** ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పశ్చిమ గోదావరి జిల్లా కోశాధికారి రావి రవికుమార్ ఆకస్మిక మృతి ఆర్టీసీ ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ శుక్రవారం సంతాపం తెలిపారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాల్లో రవికుమార్ చురుకుగా పాల్గొనేవారని పేర్కొన్నారు. ఆర్టీసీలో కండక్టర్‌గా తన జీవితాన్ని ప్రారంభించి, ఆర్టీసీ పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారిగా పని చేస్తూ, ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక సమస్యలు పరిష్కారానికి యూనియన్ నిర్వహించిన అనేక ఉద్యమాలు, పోరాటాల్లో పాల్గొనేవారని తెలిపారు. రవికుమార్ మృతి ఆర్టీసీ ఉద్యమాలకు తీరని లోటుగా పేర్కొంటూ, రవికుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం బస్వా రమేష్

**క్యాన్సర్ పేషెంట్‌కి అత్యవసర రక్తదానం**



**కాకినాడ, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** కాకినాడ మెడికవేర్ ఆసుపత్రిలో క్యాన్సర్‌తో బాధపడుతున్న బేబీ అనే మహిళకు అత్యవసరంగా పేగు శస్త్రచికిత్స చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైద్యులు నలుగురు రక్తదాతల అవసరం ఉందని తెలియజేయడంతో, ఫేస్‌బుక్ మరియు వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా సందేశం పంచారు. ఈ సందేశాన్ని చూసిన పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన బస్వా రమేష్ స్పందించి, "అన్నయ్య, నేను వస్తాను" అంటూ మానవత్వంతో స్వయంగా ఆసుపత్రికి వచ్చి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో ఆయన చూపిన స్పందన అందరిలో ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కోఆపరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ మాట్లాడుతూ "అన్నదానం చేస్తే వందల మందికి ఆకలి తీరుతుంది. వస్త్రదానం చేస్తే వందల మందికి అవసరం తీరుతుంది. కానీ రక్తదానం వందల మందికి పునర్జీవనాన్ని ప్రసాదించగలదు. ఆరోగ్యంగా ఉన్న ప్రతివ్యక్తి ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయాలి. అత్యవసర శస్త్రచికిత్సల సమయంలో అందుబాటులో ఉండేలా ఉండాలి," అని పిలుపునిచ్చారు. బస్వా రమేష్‌ను ఉదాహరణగా చూపిస్తూ, మానవత్వంతో స్పందించే మనుషులు సమాజానికి నిజమైన మూలస్తంభాలని పేర్కొన్నారు.

## పైనాపురంలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

**జనసైనికుల భద్రతే లక్ష్యం : బొబ్బేపల్లి సురేష్ నాయుడు**



**ముత్తుకూరు, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ముత్తుకూరు మండలం పైనాపురం గ్రామపంచాయతీ పరిధిలోని దిబ్బ మీద హరిజన వాడలో క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పవన్ కళ్యాణ్ ఆశయాలను, గ్రామాభివృద్ధిని, రాష్ట్రాభివృద్ధిని మనసులో ఉంచుకొని కష్ట కాలంలోనూ పార్టీ జెండాను వదలకుండా నిలబడిన జనసైనికుల భద్రత కోసం క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొచ్చాం," అన్నారు. ఈ క్రియాశీలక సభ్యత్వం ద్వారా సభ్యులు ప్రమాదవశాత్తు గాయపడితే రూ.50,000 వరకూ వైద్య సహాయం, మరణించితే వారి కుటుంబానికి రూ.5 లక్షల భీమా లబ్ధి అందించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పార్టీ భరోసాగా నిలబడే విధంగా ప్రత్యేక ఐడి కార్డు, సభ్యత్వ ధృవీకరణ పత్రంతోపాటు కిట్‌ను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, సుమన్, మల్లి, చిన్న, స్థానిక నాయకులు కావలి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి కిట్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని బొబ్బేపల్లి తెలిపారు.

# రక్తదానం - మరొకరికి ప్రాణ దానం

**నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం**



**పులివెందుల, జూన్ 13 (జనస్వరం) :** రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది. ప్రతి ఏటా జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటారు. స్వచ్ఛందంగా నిర్భయంగా రక్తదానం చేసే వ్యక్తులకు కృతజ్ఞతలు తెలుపుకోవడం, అలాగే రక్తదానం అవసరం ప్రాముఖ్యత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అలాగే రక్తదానం చేసే సంస్కృతిని మరింత బలోపేతం చేయాలన్న సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రతి కొన్ని సెకండ్లకు ఒకసారి ప్రపంచంలో ఎక్కడో ఓ చోట రక్తం అవసరం అవుతోంది. ప్రమాదాలు శస్త్ర చికిత్సలు డెలివరీ సమయంలో రక్త నష్టం, క్యాన్సర్ వంటి వ్యాధుల చికిత్స కోసం కావచ్చు. ఈ మూడు ప్రాణాలను రక్షించుకోవాలన్నదే ప్రపంచ ఆరోగ్య సంస్థ ముఖ్య ఉద్దేశం. రక్తదాతల దినోత్సవం 20 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తు చేస్తూ రక్తదాతల సేవకు కృతజ్ఞత తెలుపుతుంది. రక్తదానం చేయడం ఒక సురక్షితమైన ప్రక్రియ. ఆరోగ్యవంతులైన 18 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు సాధారణంగా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. ఈ ప్రక్రియ ఒకరి జీవితాన్ని పూర్తిగా మార్చగలదు.

**చరిత్ర :**

1901లో ఆస్ట్రేలియాకు చెందిన నోబెల్ విజేత కార్ల్ లాండ్ స్టీనర్ మొదటిసారిగా రక్తాన్ని వర్గీకరించారు. దీంతో ఆయన జయంతి గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని 2004లో అన్ని దేశాల్లో నిర్వహించాయి. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. అయితే రక్తదాతలు ఎవరైనా రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు. 18 సంవత్సరాలు నుండి 55ఏళ్ల లోపు ఉన్నవారు రక్తదానానికి అర్హులు. కనీసం రక్తదాతల శరీర బరువు 50 కిలోలు ఉండాలి. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో బాధితుల శరీరంలో తగినంతగా రక్తం లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని గ్రహీత అని, ఇచ్చే వ్యక్తిని దాత అని అంటారు. 'ఓ' గ్రూప్రోక్తం కలిగిన వారిని విశ్వదాత అని, 'ఏబీ'. గ్రూపుల రక్తం కలిగినవారిని విశ్వగ్రహీత అని అంటారు.

**రక్తదానంపై అపోహాలు వద్దు :**

రక్తదానం చేస్తే బలహీనపడి, నీరసించిపోతారు ఒక అపోహ ఉంది కానీ రక్తదానం తర్వాత ఎటువంటి బలహీనత సంభవించదు. ఎప్పటిలా ఆరోగ్యంగా ఉంటారు. శ్రమతో కూడిన కష్టమైన పనులు చేసుకునేవారు ఇంతకుముందులా పనిచేసుకోలేరు ఒక అపోహ ఉంది కానీ రక్తదానం తర్వాత యధావిధిగా అన్నిరకాల శ్రమతో కూడిన పనులు చక్కగా చేసుకోవచ్చు. రక్తదానం చేసే సమయంలో విపరీతమైన నొప్పి ఉంటుందని ఒక అపోహ ఉంది కానీ రక్తదానం సమయంలో ప్రత్యేకమైన సూది గుచ్చేటప్పుడు కలిగే చిన్నపాటి నొప్పి తప్పించి ఎటువంటి తీవ్రమైన నొప్పి ఉండదు. రక్తదానం వల్ల ఎయిడ్స్ సంక్రమించవచ్చు అని ఒక అపోహ ఉంది. వాస్తవానికి రక్తదానం పూర్తి శాస్త్రీయమైన, సురక్షితమైన పద్ధతులలో ఏ రకమైన వ్యాధి క్రిములు సోకే అవకాశం లేని విధంగా జరుగుతుంది. స్వచ్ఛందంగా రక్తదానం చేద్దాం.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆశిద్దాం.

## భీమవరం నుంచి భద్రాచలం వరకు కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం

**- ఏలూరు డిపో నుండి నూతన రాత్రి సర్వీస్‌కు శ్రీకారం**

**- జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ప్రారంభం**



**ఏలూరు, జూన్ 13 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) భీమవరం నుండి భద్రాచలం వరకు మరో కొత్త బస్సు సర్వీసును ప్రారంభించింది. ఈ సర్వీస్ ప్రారంభోత్సవం గురువారం ఏలూరు డిపోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి అప్పల నాయుడు హాజరై బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆర్టీసీ ఉన్నతాధికారుల సమక్షంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లా డుతూ, "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక కొత్త రూట్లలో బస్సులు ప్రవేశపెట్టడం జరుగుతోంది. భద్రాచలంలో శ్రీరామచంద్రుల దర్శనార్థం ప్రజలకు మరింత సౌకర్యం కల్పించేందుకు ఈ కొత్త రాత్రి సర్వీసును ప్రారంభించాం. ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకొని సంస్థను బలోపేతం చేయాలి," అని కోరారు. భీమవరం డిపో మేనేజర్ పి.ఎన్.వి.ఎం. సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, ఈ కొత్త సర్వీస్ రాత్రి 8 గంటలకు భీమవరం నుంచి బయలుదేరి, 10 గంటలకు ఏలూరుకు, ఉదయం 3 గంటలకు భద్రాచలానికి చేరుకుంటుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో భద్రాచలం నుండి ఉదయం 8 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం 1కి ఏలూరు, 3 గంటలకు భీమవరం చేరుతుందన్నారు. ఇంతకుముందు ఏర్పాటు చేసిన పగటి బస్సు ప్రజాదరణ పొందిన నేపథ్యంలో ఈ రాత్రి సర్వీసు ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి, ఏఎంటీ జి.మురళి, ఓఎఫ్ ఐ. ప్రేమ్ కుమార్, పిఆర్వో నరసింహం, పలువురు కార్మికులు, ఆర్టీసీ నేతలు పాల్గొన్నారు.

## జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్లు



**ఏలూరు, జూన్ 13 (జనస్వరం) :** జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన విలియమ్స్‌ను రాష్ట్రరేషన్ డీలర్లసంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, ఏలూరు జిల్లాఅధ్యక్షులు తలారి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని ,టైమింగ్స్ తప్పనిసరిగా పాటించాలని రేషన్ పంపిణీ సక్రమంగా పూర్తి చేసి ప్రభుత్వానికి, జిల్లాకి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కేఎన్‌వి ప్రసాద్, నూజివీడు డివిజన్ అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు యూ జయరాజు, ఏలూరు డివిజన్ అధ్యక్షులు సిపాని రాజశేఖర్, పెదపాడు అధ్యక్షులు లక్ష్మణరావు, ఉంగుటూరు సెక్రటరీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## 14న జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర మాక్ డెమో

**- వట్లూరు టీటీడీసీలో ఉదయం 7.00 గంటలకు యోగాంధ్ర మాక్ డెమో**

**- గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో నిర్వహించే కార్యక్రమంలో ద అందరూ భాగస్వామ్యం కావాలి**

**- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు, జూన్ 13 (జనస్వరం) :** ప్రజల్లో యోగా ప్రాముఖ్యతను పెంపొందించే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఈనెల 14న యోగాంధ్ర మాక్ డెమో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలి పారు. శనివారం ఉదయం గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో 6,197 వేదికల్లో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి వేదిక యోగా మ్యాట్లు, తాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలని మండలస్థాయి అధికారులను ఆదేశించారు. మండలస్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు. స్థానిక పజలు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు చురుగ్గా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఇంతవరకు యోగా ఆంధ్ర కార్యక్రమం పాల్గొనేందుకు 8,46,428 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వట్లూరు టీటీడీసీలో ఉదయం 7.00 గంటలకు యోగాంధ్ర మాక్ డెమో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు అంత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు.

## పాఠశాలకు గ్యాస్ స్టవ్ బహూకరణ



**పాలకొల్లు, జూన్ 13 (జనస్వరం) :** మండల పరిధిలోని ఎంపీపీ కాపవరం నెంబర్ టు బేసిక్ ప్రైమరీ స్కూలుకు భవానీ ప్రసాద్ రాయపూడి సహకారంతో పాలకొల్లుకు చెందిన గాదే సుబ్బారావు సౌజన్యంతో పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం గ్యాస్ స్టవ్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిమిత్తం గ్యాస్ స్టవ్ పాఠశాలకు అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థుల కోసం సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. నాణ్యతతో కూడిన బ్యాగులు, బెల్టు, పుస్తకాలు అందించడం జరుగుతోందన్నారు. దాతల సహకారంతో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని, మంచి పౌరులుగా ఎదగాలని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్ పాఠశాలకు అందిస్తున్న సేవలు మరపురానివన్నారు. స్కూల్ ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని వెల్ల బేబీ సరోజ, పీఎంసీ సభ్యులు ఎండీఎం నిర్వాహకులు తోట కుమారి, శానిటేషన్ ఆయా ఎం ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేయాలి

**గ్రామానికి కోటి రూపాయల నిధులతో అభివృద్ధి పనులు**



**నంద్యాల. జూన్ 13 (జనస్వరం) :** రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ఉమ్మడి కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. మార్కెట్ యార్డ్‌లో డైరెక్టర్ పదవి పొందిన వ్యక్తులు రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని పార్లమెంటరీ కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలంలోని పెద్ద కొట్టాల గ్రామంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ గెలుపు కోసం నిస్వార్థంగా పని చేసిన జనసేన కార్యకర్తలకు తన గుండెల్లో ఎప్పటికి చోటు ఉంటుందన్నారు. ఏడాది తిరగకముందే కోటి రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్‌గా పబ్బతి రవి కుమార్ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జనసేన నాయకులు నంద్యాల మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి రవికుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిస్వార్థంగా జనసేన కార్యకర్తలు తమ సాయశక్తుల కష్టపడి నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేసారన్నారు. మార్కెట్ యార్డు డైరెక్టర్ పదవి తమ సామాజిక వర్గంలో ఏ ఒక్కరికి ఇంతా మంచి పదవి లభించలేదని మొదటిసారిగా జనసేన నాయకుడిగా తనకు మార్కెట్ యార్డు డైరెక్టర్ గా ఎన్నుకోవడంతో పాటు తగిన గుర్తింపునిచ్చారన్నారు. నిస్వార్థంగా అహర్నిశలు కష్టపడిన జనసేన కార్యకర్తలకు తన గుండెల్లో ఎప్పటికి చోటు ఉంటుందన్నారు. జనసేన నాయకులకు కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం తప్పక అందిస్తామని వారికీ ఏ సహాయం కావాలన్న ఒక సోదరుడిలా నిత్యం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్, ఇషికా రంజాన్ సొసైటీ అధ్యక్షుడు పిడీసెల విజయ్ కుమార్,జనసేన నాయకులు సందీప్, మహేష్ గ్రామ పార్టీ నాయకులు, జనసేన కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దోసపాడులో అంబరాన్నంటిన సంబరాలు

**తల్లికి వందనం పథకం నిధులు జమ కావడంతో గ్రామాల్లో ఆనందోత్సాహాలు**



**దెందులూరు, జూన్ 13 (జనస్వరం) :** తల్లికి వందనం పథకం నిధులు జమతో దోసపాడు గ్రామంలో గ్రామ ప్రజలంతా సంబరాలు జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ గోరింక ఏసుమణి, ఏసోబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామ ప్రజలు, గ్రామ టీడీపీ నాయకులు కలిసి కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతిరోజు పని చేస్తున్నామన్నారు. ఒక ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా, సుపరిపాలన, పారదర్శక పాలన కక్ష సాధింపులు లేని పాలన, ప్రజా ప్రభుత్వంగా ప్రజల నుండి మన్ననలను పొందిందన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని, జగన్ రెడ్డి ఆయన వర్గం పనికట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు దెందులూరు డిసి చైర్మన్ అత్తులూరి చంద్రశేఖర్, మేడూరి వెంకటేశ్వరరావు, అత్తులూరి శ్రీనివాసరావు, బొల్లె రాము, నాగయ్య, రాధా, నాగబాబు,టిడిపి కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు ఉన్నారు.